


# ప్రార్థన

మా పరలోకపు తండ్రి,

నీ పరిశుద్ధ ఆత్మ చేత మేము విశ్వాసమందును, నీ రక్షణయందును, ప్రేమయందును ఏకమైయున్నాము.

మేము బంధకములలో ఒంటరి తనములో ఉన్నటువంటి ఈ విపత్కర పరిస్థితులలోను మీ యొక్క రాజ్య సంబంధమగు బిడ్డలముగా ఉన్నాము. మీరు ఎల్లప్పుడును మాకు సమీపముగా ఉందురనే మా యొక్క విశ్వాస పరిమాణమును పెంపొందించుము. మరియు ఈ ప్రపంచమందున్నటువంటి ప్రతి సహోదరి సహోదరులలో ఏక భావము కలిగినటువంటి అనుభవము పెంపొందించుము. అనారోగ్యతతో ఉన్నవారిని లేవనెత్తుము, ఒంటరి తనములలో ఉన్నవారి హృదయాలను తేలిక పర్చుము. తమ భాద్యతలు నిర్వహిస్తున్నటువంటి వారికి నీ యొక్క జ్ఞానమును తెగువను ప్రసాదించుము, వైద్య సేవను అందిస్తున్న వారికి నీ బలమును ప్రసాదించుము. ఈ సార్వత్రిక సంఘము నందున్న మా సహోదరి, సహోదరుల పక్షమున నిలువుము, మా బంధాలను బలపరచుకునే నూతన ఆలోచనలను మా యందు పుట్టించుము.

యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక.

యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింప చేసి నిన్ను కరుణించును.

యెహోవా నీ మీద తన సన్నిధి కాంతి ఉదయింప చేసి నీకు సమాధానము కలుగజేయును గాక.

ఆమేన్ ................

*(Translation: John Augustine Govada)*